# నాకు తెలియని నేనెవరో

ముకుంద రామారావు



కవిత్వం

# నాకు తెలియని నేనెవరో

ముకుంద రామారావు



నిషిత ప్రచురణలు
హైదరాబాద్

# Naku Teliyani Nenevaro

Collection of Poems by

MUKUNDA RAMARAO

**First Edition** : 10th May, 2008

**Cover Photo :**
Vemuri Ravi Kiran, Atluri Srinivas
Portland, U.S.A.

**Design, Book Making :** Jugashvili

**DTP :** Sowmya Graphics

**Printing :** Charita Impressions, Hyderabad.

**For Copies :**
Nishita Publications
1-7-23/1, Street No.8, Near ISI
Habsiguda
Hyderabad - 500 007.
Phone : 040-27178673
Mobile : 9908347273
email:mukundaramarao@hotmail.com

**Copies Available at :**
Navodaya Book House
Prajasakti Book House
Vishalandra Publishing House
Telugu Book House
Disa Pustaka Kendram

Price : Rs. 60/-, $5

అమ్మ తరువాత అమ్మ

నా శ్రీమతి

సుభాషిణికి

ప్రేమతో...

అంకితం

***ఈ సంకలనంలో 46 కళ్లున్నాయి***
***చదివే వారి కళ్లల్లో కళ్లు పెట్టి అవీ చూస్తాయి***
***ఆనందంగా ఆప్యాయంగా...***


- ప్రయాణం 13
- మళ్లీ మళ్లీ 14
- ఉనికి 15
- నువ్వు నేను జీవితం 16
- నేడు నిన్న రేపు 18
- మననం 20
- పున్నమి ధ్యానం 21
- ఇంట్లో అందరికీ 22
- ఐనా 24
- ఫోనుల్లో 25
- చెట్లు 26
- రాత్రంతా 28
- పొగ 29
- విదేశంలో మనుమరాలు 30
- లెక్కలు 31
- ఒక ఒంటరి వేళ 32
- ఈ మేఘాలేమిటో 34
- మిత్రమా 36
- నమ్మకంతో 37
- జ్ఞాపకాలు 38
- ఇంటా బయటా 39

- సమయం 40
- చూపు 41
- గుండె కోత 42
- సొంతిల్లు 44
- కొన్ని 45
- రక్తం 46
- చక్రం 47
- స్వంతం 48
- అలజడి 49
- అతిథులు 50
- అడ్డంకులు 51
- అవును కాదు 52
- ఏ రోజు కా రోజు 53
- తెలియకుండా 54
- వెళ్లాలి 55
- కుక్కలు కూడా ఉన్నాయి జాగ్రత్త 56
- ఆలోచనల్లో... 60
- శరీరం 61
- కళ్లు తెరిచేసరికి 62
- కదలిక 63
- ఎక్కడైనా 64
- వల 66
- ఎంతెంత దూరం 67
- వేసవి ముంగిట 68
- యాత్ర 70

# తెలుసుకునే క్రమంలో

ప్రయాణం ఒక యాత్ర లా సాగుతూనే ఉంది. దశలు దశల్లో మజిలీలు మజిలీలుగా. ఉద్యోగ విరమణ ఇప్పుడొక కొత్త మజిలీ నాకు. ఎంత చూసినా, ఎంత తెలిసినా, ఎంత ఎదిగినా ఎంత తక్కువో అనిపిస్తుంది. సృజనలో చిన్నా పెద్దా, కొత్తా పాతల తేడాలు కనపడవు నాకు. అందరి దగ్గరా ఎంతో కొంత తెలుసుకునేది ఉంటూనే ఉంటుంది. ప్రపంచం, ప్రకృతి ప్రతీ క్షణం ఏదో ఒకటి నేర్పుతూనే ఉంటాయి, మనిషి మనిషికీ మధ్య చీకటి కోణాల్ని బయటపెడుతూనే ఉంటాయి.

నా వరకూ నాకు కవిత్వం –

ఉదయాస్తమయాలంత నిత్యనూతనం
సూర్య కిరణాల చైతన్యం
శాఖోపశాఖల చెట్టు
సముద్రంలో కలిసేవరకూ సాగే నది
జీవన సంగీతం
అనుభవ సారం
నన్ను నేను తెలుసుకునే సాధనం
ఒక కొత్త ఊపిరి
నిండుగా ఆనందించి ఆశ్చర్యపోవాలి
అడ్డంకుల్ని దాటుకుంటూ పోవాలి

పసిపిల్లలంత స్వచ్ఛంగా ఉన్నట్టు
అనారోగ్యం నుండి తేరుకుంటున్నట్టు
చీకటి నుండి వెలుగులోకొస్తున్నట్టు
ఎన్నో సంవత్సరాల తరువాత ఇంటికొస్తున్నట్టు
వెన్నెల అడవిలోకి చొచ్చుకుపోతున్నట్టు
వేసవిలో చల్ల గాలి తాకినట్టు
ఎదురు చూస్తున్న మొక్కలకు నీళ్లు పోస్తున్నట్లు
వడగళ్ల వానకి వీధంతా పిల్లల వరదైనట్టు
వచ్చే ప్రతీ రోజూ ఒక పేరు ఒక తేదీతో వస్తున్నట్టు
నీటిలో నీరు, పాలలో పాలు,
నూనెలో నూనెలా కలిసి పోతున్నట్టు

ఎంత హాయిగా ఉంటుందో చదువుతున్నప్పుడు, రాస్తున్నప్పుడు లేదా ప్రేమగా పంచుకుంటున్నప్పుడు. పుట్టుకమీద, ప్రేమమీద, చావుమీద ఉన్న నమ్మకమే నాకు కవిత్వం మీద కూడా. ఎప్పటికప్పుడు ఆగిపోనీకుండా రాయిస్తున్నది బహుశా ఈ రహస్య ప్రక్రియే. విషయం ఏదైనా సహజంగా సరళంగా క్లుప్తంగా గాఢంగా ఉన్న కవితలే నాకు చాలా ఇష్టమైనవి. నాకున్న పరిధుల్లో నేను చెప్పాలని చేసే ప్రయత్నమే నా కవిత్వం.

ఈ ప్రయాణంలో నాకెందరో గురువులు, స్నేహితులు, బంధువులను పొందగలిగాను. వారందరికీ నా నమస్సులు

- ముఖ్యంగా ఈ సంకలనంలో సహాయపడ్డ మిత్రులు – శ్రీ దీవి సుబ్బారావు గారికి, నామాడి శ్రీధర్ గారికి, శిఖామణి గారికి, యదుకుల భూషణ్ గారికి, జుగాష్విలి గారికి ధన్యవాదాలు.
- ఈ సంపుటిలోని కవితల్ని తమ తమ పత్రికల్లో ప్రచురించి ప్రోత్సహించిన పత్రికల వారందరికీ కృతజ్ఞతాభినందనలు.
- నా కవిత్వాన్ని అభిమానించి ఉత్సాహపరిచే మిత్రులు శ్రీ గుడిపాటి, అశోక్ కుమార్, కవి రాజు, రవిశంకర్, జూకంటి జగన్నాథం, జూలూరి, పొనుగోటి, పసునూరి, రామకవచం, జింబో, శివకుమార్, సౌభాగ్య, చందన రావు, కందాళై, ఎండ్లూరి సుధాకర్, విద్యార్థి, రామతీర్థ, దర్భశయనం, శాంతసుందరి, రామాచంద్రమౌళి, తంగిరాల, ఉమా రాజేశ్వరరావు, శివరాజు సుబ్బలక్ష్మి గార్లకు, ఇంకా అనేకానేక మిత్రులకు నా వందనాలు.

- నాకేదో తెలుసనుకుని నన్నభిమానించే మూలాను, రఘుని, వినీల్‌ని, కిరణ్‌ని గుర్తు చేసుకుంటున్నాను.
- నా వెనక ప్రాణ శక్తిలా నిలిచే నా శ్రీమతి సుభాషిణి, పిల్లలు లావణ్య-రామునాయుడు, చైతన్య-ఆనందకిషోర్, కల్యాణ్ చక్రవర్తి-రాధిక, మనుమరాండ్రు నిషిత - సుప్రియ, మనుమలు నిశ్చయ్ - శివేన్, సోదరులు భాస్కర్-జగదీశ్ సోదరి రత్నమ్మను, అత్తగారు క్రిష్ణవేణి, బావమర్దులు ప్రసాద్-శేఖర్-శ్రీనివాస్‌లను మరచి పోలేను.

అడుగడుగునా అదృశ్యశక్తిని ప్రసాదిస్తున్న మహానుభావు లందరికి అనేకానేక ప్రణామాలు.

ముకుంద రామారావు<br>*20 ఏప్రిల్ 2008*

# ప్రయాణం

ఎండ
వాన
చలిలో
నలిగిపోతున్న
ఉదయాస్తమయాలు

ఆకాశంలో వేలాడుతున్న
జ్ఞాపకాల నక్షత్రాలు

నమ్మిన నేలని తాకాలని
ఎంతెత్తునుండైనా
దూకుతున్న జలపాతాలు

ప్రతీ రోజూ లేచిందే పరుగు

ఆస్తిగా మారని గాలి
ఆధీనంలో లేని మరణం

ప్రపంచ నదిలో
ఆనవాళ్లయినా మిగల్చని
పడవ ప్రయాణం
జీవితం

*1 మార్చి 2006*
*మన భూమి*

# మళ్లీ మళ్లీ

**ఆ** చెట్టుకి
పూవులెంత అందంగా ఉన్నాయో
ఎన్నాళ్లుంటాయో అలా

ఈలోగా
ఎవరో వాటిని తెంపుకు పోతారు
వాడుకుంటారు
వాడిపోయాక విసిరేస్తారు

అయినా
అవి పూస్తూనే ఉంటాయి
ఆ చెట్టుకి కాకపోతే
మరో చెట్టుకి

*22 జులై 2007*
వార్త ఆదివారం

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=167